ప్రతి అక్షరం · ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
గురువారం 3 జులై 2025






## గుట్టలో పట్నం పూజలు

యాదగిరిగుట్ట,రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్టలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి. ఆయన తనయుడు యువనేత పట్నం రనీష్ రెడ్డి తదితరులు. ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరించిన మహేందర్ రెడ్డి. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించిన మహేందర్ రెడ్డి.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను సన్మానించిన ఎమ్మార్పీఎస్ నేతలు



యాదగిరిగుట్ట,రోమింగ్ న్యూస్: యాదాద్రి భువనగిరి జిల్లా కు మొట్టమొదటి సారి విచ్చేసిన జిల్లా ఇంచార్జీ మంత్రి వర్యులు మరియు ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖామాత్యులు అడ్లూరి లక్ష్మణ్ ను మర్యాద పూర్వకంగా కలసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మార్పియస్ ఎంఎస్పీ బృందం. మంత్రి పదవి చేపట్టిన తర్వాత మొదటిసారిగా యాదాద్రి భువనగిరి జిల్లా పర్యటన లో భాగంగా ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామానికి విచ్చేసిన ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వికలాంగుల శాఖల మంత్రివర్యులు అడ్డూరి లక్ష్మణ్ ను మరియు ప్రభుత్వ విప్ స్థానిక ఆలేరు నియోజకవర్గం శాసనసభ్యులు బీర్ల ఐలయ్య లను కలిసి శాలువాతో శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి బృందం. ప్రజా అభిమానం చూరగోని మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాక్షించడం జరిగింది. ఈ కార్యక్రమం లో యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్ మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ,

భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ మాదిగ, ఎంఎస్పి జిల్లా నాయకులు బూడిద జానీ మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షులు ప్రేమ్ కుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## పాత గుండ్లపల్లి అంగన్వాడి కేంద్రంలో బర్త్ డే వేడుకలు



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: పాత గుండ్లపల్లి అంగన్వాడీ కేంద్రంలో శివరాత్రి హిమాంశ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా బాలుని తండ్రి శ్రీ శైలం, తల్లి శ్రీలత ప్రీ స్కూల్ పిల్లలు గర్భిణీ స్త్రీలు బాలింతలు, తల్లులు, టీచర్ అక్తర్, ఆయా మంగ పాల్గొన్నారు.

## 13న కాళికామాత బోనాలు



నకిరేకల్ : శ్రీ శ్రీ స్వయంభు కాళికామాత దేవాలయం 13వ సంవత్సర బోనాల పండుగ మహోత్సవం 13 జులై 2025 ఆదివారం శ్రీ స్వయంభు కాళికామాత అమ్మవారి బోనాల పండుగను హిందూ బంధువులు విజయవంతం చేయాలని కమిటీ కోరింది శ్రీ స్వయంభు కాళికామాత దేవాలయ. వ్యవస్థాపక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దేవాలయంలో బుధవారం సాయంత్రం కమిటీ సమావేశమైంది అన్ని రకముల కార్యక్రమం నిర్ణయించుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు శ్రీ స్వయంభు కాళికామాత దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు బ్రహ్మదేవర రవిశంకర్ దీకొండ ప్రకాష్ కొండేటి శ్రీనివాస్ ఊర శ్రీను ఉయ్యాల శ్రీనివాస్ చందుపట్ల వేణు మాధవ్ మారుతా నాగయ్య అంబేద్కర్ దాసరి రామచంద్రయ్య పల్లెర్ల యాదగిరి మేడిపల్లి శివ కారింగుల యాదగిరి కుక్కడపు గోపయ్య తదితరులు పాల్గొన్నారు

# బెస్ట్ ఆవేలబుల్ స్కూల్ నిధులు విడుదల చేయండి

**దళిత అభివృద్ధి శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ కి వినతి పత్రం అందజేత**

**సానుకూలంగా స్పందించిన మంత్రి... నిధులు త్వరలో విడుదల చేస్తామని హామీ**



యాదగిరిగుట్ట,రోమింగ్ న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా గత మూడు సంవత్సరాలుగా పెండింగులో ఉన్న బెస్ట్ ఆవేలబుల్ స్కూల్ పథకం నిధులు విడుదల చేయాలని కోరుతూ రాష్ట్ర దళిత అభివృద్ధి శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. జిల్లాకు వచ్చిన మంత్రిని కలిసిన సందర్భంగా బెస్ట్ ఆవేలేబుల్ స్కూల్ పథకం క్రింద దళిత, గిరిజన విద్యార్థులు వేలాదిగా విద్యాను అభ్యసిస్తున్నారని, వీరికి ఆయా పాఠశాలలు విద్యతో పాటుగా యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు, టై, బెల్ట్ కూడా ఉచితంగా ఇవ్వవలసి ఉండగా ఇవేవీ కూడా ఇవ్వడంలో జాప్యం చేస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గత మూడు సంవత్సరాలకు పైగా పెండింగులో ఉండటం వల్ల పాఠశాల యాజమాన్యాలు సైతం ఇబ్బందులు పడుతున్నారన్నారు. అందువల్ల వెంటనే నిధులు విడుదలచేసి విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందెలాగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈసందర్భంగా మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సానుకూలంగా స్పందించి అతి త్వరలో ఈ నిధులను విడుదల చేయుటకు కృషి చేస్తున్నమని, ఈసమస్య పరిష్కారానికి ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో ఉన్నదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సురుపంగ శివలింగం, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్, ఎం ఎస్ ఎఫ్ జిల్లా భాద్యులు కొల్లూరి హరీష్ తదితరులు పాల్గొన్నారు .

# నూటికి నూరు శాతం హామీలు అమలు చేస్తాం

**ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**





యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో నాలుగు అమలు చేశామని, రానున్న రోజుల్లో మిగతా రెండు గ్యారంటీలతో పాటు అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ నూటికి నూరు శాతం నెరవేర్చుతామని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. బుధవారం ఉదయం ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యతో కలిసి యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. మంగళవారం రాత్రి యాదగిరిగుట్టకు వచ్చిన మంత్రి.. రాత్రి ప్రెసిడెన్షియల్ సూట్ లో బస చేశారు. అనంతరం బుధవారం తెల్లవారుజామున్నే ప్రధానాలయంలో స్వామివారిని దర్శించుకుని ఉత్సవమూర్తులకు అష్టోత్తర పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అసమర్థత కారణంగా తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పటి నుండి కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కొత్త రేషన్ కార్డులే కాకుండా కార్డులపై సన్నబియ్యం పంపిణీ చేస్తూ ధనవంతులు తినే నాణ్యమైన సన్నబియ్యం అన్నంతో పేదల కడుపు నింపుతున్నామని తెలిపారు. యాదగిరిగుట్ట నరసింహస్వామి ఆశీస్సులతో ప్రజలకు సన్నబియ్యం, ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, 59 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసాను సీఎం రేవంత్ రెడ్డి విజయవంతంగా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో జిల్లా ఇంఛార్జ్ మంత్రిగా ఈ ప్రాంత అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర కేబినెట్ మంత్రిగా, జిల్లా ఇంఛార్జ్ మంత్రిగా అదనపు బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అంతకుముందు యాదగిరిగుట్టకు వచ్చిన మంత్రి అడ్లూరికి కలెక్టర్ హనుమంతరావు, అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు మొక్కను బహూకరించి ఆహ్వానించా రు. ఆలయ ఈవో వెంకటరావు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శనం కల్పించారు. అనంతరం ప్రధానాలయ ముఖ మంటపంలో మంత్రి అడ్లూరి, ఎమ్మెల్యే బీర్లకు ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేయగా.. ఈవో వెంకటరావు లడ్డూప్రసా దం, స్వామివారి శేషవస్త్రాలు అందజేసి నారసింహుడి ఫొటోను బహూకరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ చీఫ్ సంజీవరెడ్డి, మదర్ డెయిరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, ఏఎంసీ చైర్ పర్సన్ చైతన్యా మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీశైలం, మాజీ ఉప సర్పంచ్ భరత్ గౌడ్, మాజీ కౌన్సిలర్ మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు బిక్షపతి తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడికి పట్టుబట్టలు, యాటపోతు గిఫ్ట్

**ఫస్ట్ ఇల్లు కట్టుకుంటే పట్టువస్త్రాలు, పొట్టేలు గిఫ్ట్ గా ఇస్తానని గతంలో హామీ ఇచ్చిన ఎమ్మెల్యే బీర్ల**

**మంత్రి అడ్లూరి ఆధ్వర్యంలో గృహప్రవేశం సందర్భంగా లబ్ధిదారుడికి బహుమతి అందజేత**



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్:

యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పట్టువస్త్రాలు, పొట్టేలును బహుమతిగా అందజేశారు. బుధవారం సైదాపురంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకుని లబ్ధిదారులు ఎగ్గిడి స్వప్న బాలమల్లేష్ దంపతులు నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆలేరు నియోజకవర్గంలో త్వరితగతిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు గృహప్రవేశం సమయంలో పట్టువస్త్రాలు, పొట్టేలు ఇస్తానని గతంలో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు తన సొంత గ్రామమైన సైదాపురంలో తొందరగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకుని బుధవారం గృహప్రవేశం చేసిన లబ్ధిదారుడు ఎగ్గిడి స్వప్న బాలమల్లేష్ దంపతులకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా యాటపోతు, పట్టుబట్టలను ఎమ్మెల్యే అయిలయ్య గిఫ్ట్ గా అందజేశారు. ఎగ్గిడి స్వప్న బాలమల్లేష్ దంపతులను ఆదర్శంగా తీసుకుని మిగతా లబ్ధిదారులు కూడా త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సూచించారు. జీవితంలో నెరవేరదనుకున్న సొంతింటి కల సాకారం చేసిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడు ఎగ్గిడి స్వప్న బాలమల్లేష్ దంపతులు తెలిపారు. ఈ సందర్భంగా గృహప్రవేశం చేసుకున్న స్వప్న బాలమల్లేష్ దంపతులకు మంత్రి, ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ హనుమంతరావు, అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు, డీసీసీ చీఫ్ సంజీవరెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చైతన్యా మహేందర్ రెడ్డి, జిల్లా నాయకుడు దుంబాల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీశైలం, మాజీ సర్పంచ్ బీర్ల శంకర్, మాజీ ఉప సర్పంచ్ దుంబాల సురేఖ, మండల నాయకుడు శిఖ ఉపేందర్ గౌడ్, తహశీల్దార్ గణేష్ నాయక్, ఎంపీడీవో నవీన్ కుమార్, విలేజ్ సెక్రటరీ రోజా, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు తదితరులు ఉన్నారు.

